క్లుప్తంగా

వికసిత్ భారత్‌పై పోటీలు

అడ్డగుట్ట: సేవాపక్షం కార్యక్రమంలో భాగంగా శనివారం బీజేపీ నాయకుల ఆధ్వర్యంలో అడ్డగుట్టలోని శ్రీసాయి విద్యార్థి హైస్కూల్లో ఆత్మనిర్భర వికసిత్ భారత్ అంశాలపై చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన మొదటి ముగ్గురికి బహుమతులతో పాటు ప్రశంసా పత్రాలను డివిజన్ అధ్యక్షురాలు గాజుల సౌందర్య అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

లాలాపేట: పటాన్‌చెరు కిర్బీ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రాజ మహేంద్ర తన జన్మదిన వేడుకల్లో భాగంగా తార్నాకలోని ప్రేమామృత నిలయం వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. వారి ఆరోగ్య పరిస్థితి, సౌకర్యాలపై ఆశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డివిజన్ డీపీఆర్ శ్రీధర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మన్ ఆర్.కె. ప్రసాద్, ఆశ్రమం వైద్యులు డాక్టర్ కృష్ణ తదితరులున్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు



చిలకలగూడ: మెట్టుగూడ డివిజన్ దూద్‌బావి ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం ప్రాథమిక పాఠశాలలో శనివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు, ఉపాధ్యాయులు కలిసి పలు రకాల పూలతో బతుకమ్మను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం మల్లికార్జునరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓయూలో స్వచ్ఛభారత్



లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీ కామర్స్ అండ్ బిజినెస్ మెనేజ్‌మెంట్ కళాశాలలో శనివారం స్వచ్ఛభారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. క్లీన్ డ్రైవ్‌లో భాగంగా కాలేజీ ప్రిన్సిపాల్ ఇంద్రకాంతి శేఖర్, వైస్ ప్రిన్సిపాల్ సమున్నత, కామర్స్ డీన్ ప్రొ.కృష్ణ చైతన్య తదితరులు పాల్గొని చీపుర్లు చేతపట్టి కాలేజీ పరిసరాలను శుభ్రం చేశారు. కార్యక్రమంలో ప్రొ. గంగాధర్,ప్రొ చెన్నప్ప, అసిస్టెంట్ రిజిస్ట్రార్ వి. ప్రసాద్ బాబు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి

- ఎమ్మెల్సీ మల్క కొమురయ్య

సికింద్రాబాద్: పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వడం ద్వారా ఆరోగ్యకర వాతావరణాన్ని ఏర్పాటు చేసుకోవచ్చునని బీజేపీ ఎమ్మెల్సీ, సేవాపర్వ్ ప్రోగ్రామ్ రాష్ట్ర కన్వీనర్ మల్క కొమురయ్య అన్నారు. శనివారం సీతాఫల్‌మండి డివిజన్ ఇందిరానగర్‌లో స్వచ్ఛభారత్ అభియాన్‌లో భాగంగా శనివారం సికింద్రాబాద్ చెత్త తొలగింపు కార్యక్రమాన్ని మాజీ మేయర్, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీకచంద్రారెడ్డి, మహంకాళి జిల్లా ప్రధాన కార్యదర్శి సారంగపాణి, బీజేపీ నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు రహదారులు శుభ్రం చేసి చెత్తను ఎత్తివేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెంకటరమణి, రవిప్రసాద్‌గౌడ్, కనకట్ల హరి, రాచమల్ల కృష్ణమూర్తి, ప్రభుగుప్తా, రాజేశ్వర్‌రావు, నగరపు శ్యాం తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీలోని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శనివారం అసెన్సస్ ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ విద్యార్థుల కోసం క్యాంపస్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌ను నిర్వహించారు. దీన్ని హ్యూమన్ క్యాపిటల్ డెవలప్‌మెంట్ సెంటర్ డైరెక్టర్ ప్రొ. జి. విజయ్ చరణ్, కోర్డినేటర్ డా.యూ. సూర్యవల్లి, అసెన్సస్ కంపెనీ ప్రతినధులతో కలిసి ప్రారంభించారు. ఈ నియామక ప్రక్రియలో ప్రీ-ప్లేస్‌మెంట్ టాక్, రాత పరీక్ష, టెక్నికల్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

ఉప్పలంచ సోదరులకు బండి సంజయ్ పరామర్శ



కంటోన్మెంట్: ప్రముఖ వ్యాపారవేత్త ఉప్పలంచ అమర్‌నాథ్ గుప్తా, ఆర్ఎస్ఎస్ రాష్ట్ర ప్రాంత సహ కార్యవహ మల్లికార్జున్ గుప్తాలను కేంద్ర హోంశాఖ సహయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ పరామర్శించారు. అమర్‌నాథ్, మల్లికార్జున్‌ల మాతృమూర్తి తారాబాయి ఇటీవలే స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో బండి సంజయ్ కుమార్ కార్ఖానా సూర్యా ఎన్‌క్లేవ్‌లోని వారి నివాసానికి వెళ్లి నివాళులు అర్పించారు. ప్రముఖ సాంఖ్యా శాస్త్ర నిపుణులు దైవజ్ఞశర్మ కూడా వీరి వెంట ఉన్నారు.

అధికారుల నిర్లక్ష్యానికి.. ఇబ్బందులు పడాలా?

- సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆగ్రహం



అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్

అమీర్‌పేట: అధికారులు చేసిన నిర్లక్ష్యానికి ప్రజలు ఇబ్బందులు పడాలా అని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల కురిసిన వర్షాలతో ముంపునకు గురైన అమీర్‌పేట డివిజన్ గాయత్రినగర్‌లో శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి పర్యటించారు. కాలనీలో ముంపు సమస్య శాశ్వత పరిష్కారం కోసం చేపట్టిన నాలా మోడలింగ్ పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. నాలాపై తిరిగి వెలిసిన ఆక్రమణలను వెంటనే తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా తలసాని మాట్లాడుతూ.. అధికారుల మధ్య సమన్వయం లేకపోవడం, తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్లే పనుల్లో జాప్యం జరుగుతుందని చెప్పారు. జీహెచ్ఎంసీ, హైడా అధికారులు వచ్చి హడావుడి తప్ప చేసిందేమిలేదని అన్నారు. నగర వ్యాప్తంగా ఉన్న నాలాల్లో పూడిక తొలగిస్తున్నట్లు ప్రభుత్వం చెపుతున్నప్పటికీ పూడిక తొలగించిన ఆనవాళ్లు ఎక్కడా కనిపించడం లేదని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అవసరమైతే క్షేత్ర స్థాయిలో పర్యటించాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, వివిధ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు జయంత్, యన్సూర్, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులు, దీప్తి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

వరద బాధితులకు అండగా ఉంటాం

సనత్‌నగర్: భారీ వర్షాలకు నష్టపోయిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం సనత్‌నగర్ నియోకవర్గ స్థాయి బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి వర్షపునీరు చేరి సామగ్రి తడిసిపోయి తీవ్రంగా నష్టపోయిన వారికి అండగా నిలవనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు లక్ష్మీబాల్‌రెడ్డి, హేమలత, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్లు శేషుకుమారి, అరుణగౌడ్, మల్లికార్జున్‌గౌడ్, నాయకులు శ్రీనివాస్‌గౌడ్, కొలను బాల్‌రెడ్డి, హరికృష్ణ, హన్మంతరావు, వెంకటేషన్‌రాజు, తలసాని సైకిలాబ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వెస్ట్‌మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం మహిళా నేతలతో కలిసి నియోజకవర్గ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు అంతకముందు మాజీ ఎమ్మెల్యే పద్మారెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఉమా, కార్పొరేషన్ మాజీ చైర్మన్ రజిని శ్రీదేవి, రజితారెడ్డి, ఎమ్మెల్యేతో సమావేశమై బతుకమ్మ ఏర్పాట్లపై చర్చించారు.

పెన్షన్‌లను వెంటనే పెంచాలి



కంటోన్మెంట్: నిరసన చేస్తున్న వీహెచ్‌పీఎస్, సీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నేతలు

కంటోన్మెంట్: దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు తదితరుల పెన్షన్‌ల మొత్తాన్ని పెంచాలని ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి కిషన్ మాదిగ డిమాండ్ చేశారు. వీహెచ్‌పీఎస్, సీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం పికెట్‌లో ఎమ్మెల్యే శ్రీగణేశ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ కంటోన్మెంట్ ఇన్‌చార్జి దొబ్బ శీను, ఎమ్మార్పీఎస్ కంటోన్మెంట్ మహిళా ఇన్‌చార్జి రేఖ, విశ్వనాథ్ మాదిగ, కో ఇన్‌చార్జి మధుకర్ మాదిగ, ఇతర అనుబంధాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వెంటనే పెన్షన్లు పెంచాలి

అడ్డగుట్ట: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్లు పెంచుతామని మాట ఇచ్చి కాలయాపన చేస్తోందని వీహెచ్‌పీఎస్ సికింద్రాబాద్ అధ్యక్షురాలు అందె దయామణి అన్నారు. దివ్యాంగులకు, చేయూత పెన్షన్‌దారులకు వెంటనే పెన్షన్లు పెంచాలని వీహెచ్‌పీఎస్, సీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ నాయకులు శనివారం కార్పొరేటర్ ప్రసన్నలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో నాయకులు వేణుగోపాల్, జోగు దశరథ్, భువనేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

బౌద్ధనగర్: ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్లను వెంటనే పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి డప్పు మల్లికార్జున్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శనివారం వార్డు కార్యాలయంలో కార్పొరేటర్ కంది శైలజకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో రుద్ర, నాగమణి, దేవేందర్, హరి తదితరులు పాల్గొన్నారు. ఈనెల 25న సికింద్రాబాద్ నియోజకవర్గం దివ్యాంగులు, చేయూత పెన్షన్ దారుల సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దీనికి ముఖ్యఅతిథిగా పద్మశ్రీ మందకృష్ణమాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు.

అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్

సనత్‌నగర్: హనుమాన్ దేవస్థానంలో ఈ నెల 22 నుంచి జరిగే దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సనత్‌నగర్ కార్పొరేటర్ లక్ష్మీబాల్‌రెడ్డి అధికారులకు సూచించారు. దేవస్థానం కార్యనిర్వాహణాధికారి సత్యనారాయణనాయుడు, ప్రధాన అర్చకులు, రాష్ట్ర అర్చక, ఉద్యోగ జేఏసీ అధ్యక్షుడు పరాశరం రవీంద్రాచార్యులు, దుర్గామాత ఆలయ అర్చకులు సుదర్శనచార్యుల సమక్షంలో శనివారం దసరా నవరాత్రి ఉత్సవాల పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ నేత కొలను బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దేవీ శరన్నవరాత్రి వేడుకలకు రావాలని ఆహ్వానం



మంత్రి కొండ సురేఖను ఆహ్వానం పలికిన అధికారులు



ఎమ్మెల్యే తలసానికి ఆహ్వాన పత్రికను అందజేసిన అధికారులు

అమీర్‌పేట: దేవీ శరన్నవరాత్రి వేడుకలకు రావాలని బల్కంపేట ఎల్లమ్మ ఆలయ అధికారులు మంత్రులు, ఎమ్మెల్యేకు ఆహ్వానం పలికారు. హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను శనివారం వారి వారి కార్యాలయాల్లో కలిసి ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమీర్‌పేట మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, ఈఓ అధికారి తమ్మినేని శేఖర్, సూపరింటెండెంట్ హైమావతి, చైర్మన్ సాయిబాబాగౌడ్, అర్చకులతో పాటు పాలక మండలి సభ్యులు, బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన



వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్న కార్పొరేటర్ హేమ, ఏఈ కౌశిక్ తదితరులు

చిలకలగూడ: ఇటీవల కురిసిన భారీవర్షాలకు వరద నీరు ఇళ్లలోకి చేరింది. సీతాఫల్‌మండి కార్పొరేటర్ సామల హేమ, సంబంధిత అధికారులతో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో శనివారం పర్యటించారు. ఫ్రైడేమార్కెట్, కిందిబస్తీ, మహ్మద్‌గూడ, అన్నానగర్ తదితర నాలా పరీవాహక, లోతట్టు ప్రాంతాలను సందర్శించి స్థానికులతో మాట్లాడారు. అనంతరం జీహెచ్ఎంసీ ఏఈ కౌశిక్, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి, నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించారు.

మహిళా మోర్చా ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు



విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న బీజేపీ మహిళామోర్చా నాయకురాళ్లు

సనత్‌నగర్: దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా సనత్‌నగర్ డివిజన్ మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి అశ్విని ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో మొత్తం 40 విద్యార్థులు హాజరై తమ ప్రతిభను చాటారు. అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురు విజేతలను ఎంపిక చేసి బహుమతులు, జ్ఞాపికలను అందజేశారు. అలాగే పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మహంకాళి జిల్లా మహిళామోర్చా అధ్యక్షురాలు అనిత, ప్రధాన కార్యదర్శి అనూష, లక్ష్మి, బీజేపీ డివిజన్ అధ్యక్షులు నరేష్‌ముదిరాజ్, సీనియర్ నాయకులు దయానంద్, క్రాంతికుమార్, ఆకుల మహేశ్, శ్రీనివాసరావు, సుధాకర్‌ముదిరాజ్, సత్యనారాయణ, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ సమావేశాలు



మాట్లాడుతున్న జాతీయ కన్వీనర్ సీఏఆర్ సుందరం

లాలాపేట: ఉస్మానియా యూనివర్సిటీలో స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ సమావేశాలు ఘనంగా శనివారం ప్రారంభమయ్యాయి. మొదటిరోజు సమావేశంలో స్వదేశీ జాగరణ్ మంచ్ జాతీయ కన్వీనర్ సీ.ఏ.ఆర్.సుందరం, జాతీయ సంఘటన్ కార్యదర్శి కశ్మీర్‌లాల్, జాతీయ సహ సంఘటన్ కార్యదర్శ సతీష్‌కుమార్ తదితరులు పాల్గొని ప్రసంగించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో స్వదేశీ ఉత్పత్తులు, స్వావలంబన, స్థానిక ఆర్థిక శక్తిని బలోపేతం చేయడం, యువతలో స్వదేశీ చైతన్యం పెంపు వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. భారత ఆర్థిక వ్యవస్థలో స్వదేశీ భావనను మరింత విస్తరించేందుకు స్పష్టమైన కార్యాచరణను ఈ సమావేశాల ద్వారా దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా స్వదేశీ జాగరణ్ మంచ్ దక్షిణ క్షేత్ర కన్వీనర్ డా. సత్తు లింగమూర్తి రచించిన స్వదేశీ–ఆత్మశక్తి పుస్తకాన్ని ఆవిష్కరించారు. దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి దాదాపు 95 మంది ప్రతినిధులు ఈ సమావేశాలకు హాజరయ్యారు. ఈ సమావేశాలు ఆదివారం సైతం కొనసాగనున్నాయి.

మహిళల భద్రతకు ప్రత్యేక చర్యలు

సికింద్రాబాద్: రైళ్లలో ప్రయాణించే మహిళలకు రక్షణ కల్పించేందుకు ఆర్‌పీఎఫ్ పోలీసులు శనివారం నుంచి ప్రత్యేక చర్యలు అమలు చేస్తున్నారు. రైళ్లలో ఒంటరిగా లేదా పిల్లలతో ప్రయాణించే మహిళలను గుర్తిస్తున్న ఆర్‌పీఎఫ్ మహిళా (మేరీ సహేలి) బృందాలు వారి వివరాలు నమోదు చేసుకుంటున్నారు. అనుమానాస్పద వ్యక్తుల సంచారం, వేధింపుల సందర్భాల్లో 139 నెంబర్ ద్వారా రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేసే పద్ధతులపై అవగాహన కల్పిస్తున్నారు. మహిళలు రైళ్లలో ధైర్యంగా ప్రయాణం చేయాలని, ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యే సందర్భంలో తమకు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌పీఎఫ్ సికింద్రాబాద్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ నవీన్‌కుమార్ తెలిపారు.

రోగులకు మెరుగైన వైద్యసేవలు



వితరణగా అందించిన బెంచీలు, స్ట్రెచర్లతో గాంధీ సూపరింటెండెంట్ ప్రొఫెసర్ వాణి

గాంధీఆస్పత్రి: దాతల సహాయ సహకారాలతో నిరుపేద రోగులకు మరింత మెరుగైన వైద్యసేవలు అందించే అవకాశం కలుగుతుందని సికింద్రాబాద్ గాంధీఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రొఫెసర్ వాణి అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ గాంధీఆస్పత్రికి వితరణగా అందించిన టేబుల్స్, స్ట్రెచర్లను శనివారం స్వీకరించారు. అనంతరం అవుట్ పేషెంట్ సముదాయంలోని డీవీఎల్ (చర్మవ్యాధులు) విభాగ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్యశిబిరాన్ని సూపరింటెండెంట్ వాణి ప్రారంభించారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ-1 శేషాద్రి, అనస్తీషియా ప్రొఫెసర్ కిరణ్‌మాదల, ఆర్ఎంఓలు రజనీ, కల్యాణచక్రవర్తి, నజీమ్, యోగి, మీనాక్షి, వైద్యులు సరిత, తభుసుం, శంకర్, హెల్పింగ్‌హ్యాండ్స్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

బతుకమ్మ పోస్టర్ల ఆవిష్కరణ



సనత్‌నగర్: బతుకమ్మ వేడుకలను మినీ ఆంధ్రాగా పిలవబడే జెక్‌కాలనీలో ఈసారి ఘనంగా నిర్వహించనున్నట్లు బతుకమ్మ ఉత్సవ కమిటీ అధ్యక్షురాలు చింతిరెడ్డి ప్రభ, దేవాదాయ శాఖ మాజీ అసిస్టెంట్ కమిషనర్ ఎస్.అన్నపూర్ణ తెలిపారు. బతుకమ్మ వేడుకల పోస్టర్లను శనివారం జెక్‌కాలనీ ఫెడరేషన్ అధ్యక్షుడు మల్లు ప్రసాద్‌తో కలిసి వారు ఆవిష్కరించారు. ఆఖరు రోజు జరిగే సద్దుల బతుకమ్మలను సంప్రదాయబద్ధంగా అందంగా తీర్చిదిద్దిన వారికి బహుమతులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో కార్యక్రమంలో ఫెడరేషన్ ప్రతినిధులు వెంకట్, పూర్ణానీ మల్లారెడ్డి, రేణుమాను బాషా పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో..

బేగంపేటలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రాంగణం బతుకమ్మ పాటలతో హోరెత్తింది. ఈ సందర్భంగా నిర్వహించిన బతుకమ్మ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పద్మావతి, వైస్ ప్రిన్సిపాల్ టి.భాస్కర్‌రెడ్డి, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ ఆనీషెరాన్, పరీక్షల విభాగాధిపతి డాక్టర్ పుష్ప, పరిపాలనా విభాగాధిపతి దిశేష్‌శుక్లా, సూపరింటెండెంట్ విమల్‌మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్ సన్‌షైన్‌లో విజయవంతంగా స్కోలియోసిస్ ఆపరేషన్

- ఆరు గంటలు నిర్వహించిన వైద్యులు

సనత్‌నగర్: కంజనైటిస్ స్కోలియోసిస్‌తో బాధపడుతున్న 18 ఏళ్ల బాలుడికి కిమ్స్ సన్‌షైన్ హాస్పటల్‌లో క్లిష్టమైన స్కోలియోసిస్ ఆపరేషన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. ఆరు గంటల పాటు కొనసాగిన శస్త్ర చికిత్స ద్వారా 120 డిగ్రీల స్పైన్ డిఫార్మిటీని సరిజేశారు. శనివారం ఆస్పత్రి కిమ్స్ సన్‌షైన్ హాస్పటల్ స్పైన్‌సర్జన్లు డా. హిమాన్షు ప్రసాద్, డా.ఆంజనేయులురెడ్డి శస్త్రచికిత్స వివరాలను తెలిపారు. బాలుడు పూర్తిగా కోలుకోవడానికి 3-6 నెలల సమయం పడుతుందన్నారు.

ప్రశాంతంగా జరుపుకోవాలి

బౌద్ధనగర్: దేవీ నవరాత్రులను పురస్కరించుకొని మండప నిర్వాహకులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు సమర్పించాలని వారసిగూడ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రెడ్డి సూచించారు. శనివారం వారసిగూడ పోలీసు స్టేషన్‌లో మండప నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. మండపాల నిర్వాహకులు పోలీసుల సూచనలు పాటిస్తూ సౌకర్యాలు కల్పించాలన్నారు. సమావేశంలో ఎస్ఐలు సుధాకర్, సునీత, రామచంద్రారెడ్డి,మల్లికార్జున్ తదితరులున్నారు.

బతుకమ్మ పండుగకు ఏర్పాట్లు

- జీహెచ్ఎంసీ డిప్యూటీ కమిషనర్ డాకునాయక్

బన్సీలాల్‌పేట్: బతుకమ్మ పండుగ వేడుకల కోసం విస్తతమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ బేగంపేట్ డిప్యూటీ కమిషనర్ డాకునాయక్ వెల్లడించారు. శనివారం ఈ సందర్భంగా తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ నెల 21 నుంచి 29 సోమవారం బతుకమ్మ వేడుకల కోసం భారీ ఏర్పాట్లు చేశామన్నారు. బేగంపేట్ సర్కిల్ పరిధిలోని బన్సీలాల్‌పేట్, రాంగోపాల్‌పేట్, బేగంపేట్, మోండా డివిజన్ల పరిధిలో 24 బతుకమ్మ బేబీ పాండ్స్‌లను ఏర్పాటు చేశామన్నారు. మహిళా పొదుపు జ్యోతి సంఘాల మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఈ నెల 30న ట్యాంక్‌బండ్‌పై జరిగే బతుకమ్మ వేడుకల కోసం బేగంపేట సర్కిల్ నుంచి పెద్ద ఎత్తున మహిళా పొదుపు జ్యోతి సంఘాల మహిళలను తరలిస్తున్నట్లు వివరించారు. శానిటేషన్ సిబ్బందిని అప్రమత్తం చేశామన్నారు.

బీజేపీ నాయకుల కుటుంబాలకు పరామర్శ



పద్మారావునగర్‌లో నర్సింహచారి కుటుంబ సభ్యులను పరామర్శించిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

పద్మారావునగర్: బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి శనివారం పర్యటించారు. సికింద్రాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గం కన్వీనర్ రాజశేఖరరెడ్డి, నాయకులతో కలిసి ఇటీవల మరణించిన బన్సీలాల్‌పేట్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఉమేశ్ ఖండెల్వాల్, నర్సింహచారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన నర్సింహచారి తనయుడు నైనేష్ శ్రీకాంత్ కుటుంబీకులను కూడా కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి పరామర్శించారు.

తల్లీబిడ్డల ఆరోగ్యానికి పౌష్టికాహారం తప్పనిసరి

చిలకలగూడ: తల్లీబిడ్డల ఆరోగ్య సంరక్షణకు పౌష్టికాహారం తప్పనిసరిగా సమపాళ్లలో తీసుకుంటే రుగ్మతలు, వ్యాధులు దరిచేరవని ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు జాహ్నవి, సరిత సూచించారు. సీతాఫల్‌మండి డివిజన్ కిందిబస్తీ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం పోషక మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓబెసిటీ, కుటుంబపోషణలో పురుషుల భాగస్వామ్యం, పరిశుభ్రత, క్యాలరీలు, ప్రొటీన్స్, ప్రీస్కూలు ఆవశ్యకత, పౌష్టికాహారం, బిడ్డల ఎదుగుదల తదితర అంశాలపై చిన్నారుల తల్లులకు అవగాహన కల్పించారు. ఆరోగ్య తెలంగాణ సాధించేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరుతూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ కౌసల్య, ప్రతినిధులు రమేశ్, శ్రీను, చిన్నారులు, తల్లిదండ్రులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం

- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్



కంటోన్మెంట్: ముంపు సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపడతామని ఎమ్మెల్యే శ్రీగణేశ్ అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ముంపునకు గురైన ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలకు భరోసా ఇస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం వెస్ట్‌మారేడుపల్లిలోని ఇషాక్ కాలనీ, కృష్ణానగర్ కాలనీల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నాలాల ఆక్రమణలు, సకాలంలో పూడికతీత లేని కారణంగా మెజార్టీ ప్రాంతాల్లో ముంపు సమస్య ఏర్పడిందన్నారు. వర్షాలకు నీట మునిగిన ప్రాంతాలను గుర్తించి పరిష్కారం దిశగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు.

అధికారుల వైఫల్యంపై ఆరా..

ఆరోవార్డు నందమూరి నగర్, ఐదోవార్డు గణేశ్ నగర్ ప్రాంతాల ముంపునకు కారణాలపై ఎమ్మెల్యే శ్రీగణేశ్ ఆరా తీశారు. నాలాలు, డ్రైనేజీ లైన్‌ల ఆక్రమణల విషయంలో కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందేనన్నారు.

పాఠశాలల్లో మౌలిక వసతులకు భూమి పూజ

బొల్లారం: తిరుమలగిరిలోని లాల్‌బజార్ ప్రభుత్వ బాలికల ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధి పనులకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేశ్ శనివారం భూమిపూజ చేశారు. ఇటీవల ఆకస్మిక తనిఖీ సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యల పరిష్కారంలో భాగంగా, మొదటి విడతగా రూ.20 లక్షలు మంజూరు చేశారు. కాంగ్రెస్ నాయకులు సరిత, మురళీ ముదిరాజ్, భవాని పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించట్లేదని సత్యాగ్రహ దీక్ష



సనత్‌నగర్: సమస్య పరిష్కరించాలని ఎన్నిమార్లు చెప్పినా అధికారుల్లో చలనం లేదంటూ పీసీసీ ఉపాధ్యక్షురాలు, సనత్‌నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. వివరాల్లోకి వెళితే.. భారీ వర్షాలతో నీటమునిగిన బేగంపేట బ్రాహ్మణవాడీ బస్తీలో కోట నీలిమ పర్యటించిన సమయంలో డ్రైనేజీ పొంగిపొర్లుతుందని స్థానికులు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వెంటనే స్పందించిన నీలిమ ఉన్నతాధికారులకు సమస్యను వివరించారు. కాగా సమస్యపై అధికారుల్లో స్పందన లేకపోవడంతో శనివారం ఆమె బ్రాహ్మణవాడీలో స్థానికులతో కలిసి సత్యాగ్రహ దీక్ష నిర్వహించారు. దీంతో దిగివచ్చిన అధికారులు రోడ్డును ఆక్రమించి నిర్మించిన ప్రహరీని కూల్చివేశారు. డ్రైనేజీ బ్లాకేజీని తొలగించారు. ఆమె వెంట కాంగ్రెస్ సీనియర్ నాయకులు విశాల్ సూదం, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్ తదితరులు ఉన్నారు.

సిబ్బంది నైపుణ్యం కలిగి ఉండాలని

అమీర్‌పేట: విపత్తులు సంభవించినప్పుడు రోగుల భద్రత విషయంలో, పూర్తి సమన్వయంతో సంక్షోభాన్ని ఎదుర్కొవడంలో వైద్యులు, సిబ్బంది నైపుణ్యం కలిగి ఉండాలని నిపుణులు సూచించారు. విపత్తు సంసిద్ధత అనే అంశంపై అమీర్‌పేట ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రిలో శనివారం జాతీయస్థాయి వర్క్‌షాప్ నిర్వహించారు. కాహో సాక్సాన్‌తో కలిసి ఏర్పాటు చేసిన సదస్సులో పలు రాష్ట్రాలకు చెందిన హాస్పిటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు హాజరయ్యారు. హైదరాబాద్ జిల్లా అగ్నిమాపక దళాధికారి వెంకన్న మాట్లాడారు. కార్యక్రమంలో ఆస్టర్ ప్రైమ్ ఆస్పత్రి సీఈఓ హరికుమార్‌రెడ్డి, జీవీకే, ఈఎంఆర్ఐ మేనేజింగ్ డైరెక్టర్ డా.రమణారావు, జర్నలిస్ట్ రాజశేఖర్, హర్షిణి పాల్గొన్నారు.